

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

సీఎం సభలో మాట్లాడుతూ... రాష్ట్ర రేపటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పుడు ఏ వైసీపీ కార్యక్రమం రాష్ట్రం మంచి చేసిన ప్రజలు, టీడీపీ కార్యక్రమం జరిగిన కార్యక్రమం జరిపిన సమయాలకు. ప్రజాస్వామ్య వేదికగా పోటీకు. సీఎం సెలవులో ఉన్నారే. ఎన్నికల అంటే ప్రజల యుద్ధం, రాష్ట్రం పునర్నిర్మాణానికి కాదు. మంచికి మాదా పార్టీలు ఉంటాయి. విధ్వంసం మాతం మార్చే వారికి ప్రజలు విధ్వంసం చూపిస్తారు.

- నారా చంద్రబాబునాయుడు



రేపటి విజేత మువ్వే

5

**బాబుతోనే భవిష్యత్తు**



# ఖబడ్దార్ జగన్‌రెడ్డి..!

## నీవు చొక్కాలు మడతపెడితే... ప్రజలు నీ కుర్చీనే మడత పెడతారు

3

- ఐదేళ్ల పాలనంతా విధ్వంసమే
- జగన్‌రెడ్డి సైకో విధానమే అరాచకాలకు కారణం
- బానిసలుగా ఉంటారో... తిరగబడతారో ప్రజలే తేల్చుకోవాలి
- 'విధ్వంసం' పుస్తక ఆవిష్కరణలో చంద్రబాబు

# అతనో.. అబద్ధాలకోరు!

ఉత్తరాంధ్రకు పాత్ర ఉన్నదంతే.. ఉత్తరాంధ్రకు ఏమిచ్చి వెళ్లేవారో -అని శంఖారావంలో తీవ్రంగా ప్రశ్నించారు యువనేత నారా లోకేష్. ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసానికి గురై కకావికలైన ఉత్తరాంధ్ర -మళ్లీ శంఖారావంతో తెలుగుదేశాన్ని గెలిపించుకోవడం ఒక్కటే మార్గమని గుర్తించాల్సిందిగా ప్రకటించారు. చంద్రబాబు పాలనలో ఉత్తరాంధ్ర ఎన్నడూలేని అభివృద్ధి చూసింది. వైసీపీ పాలనలో ఎంత వెనక్కి పోయిందో ముందుకొచ్చి చూడండంటూ -పార్టీ శ్రేణుల నేరుగా మెచ్చ ప్రకటించారు. రోడ్లు, డ్రైనేజీ, భోగాపురానికి భూసేకరణ, సాంకేతిక ప్రాజెక్టులు, పక్కా ఇళ్లు.. ఒక్కటేమిటి -ప్రగతి ప్రశ్నల పరిష్కరించిన పార్టీ తెలుగుదేశం అని హామీస్తున్నాం ప్రకటించారు. గురువారం రాజాం, బొబ్బిలి, ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావ సభలు నిర్వహించిన లోకేష్ -వైసీపీని భూస్థాపితం చేస్తామని పిలుపునిచ్చారు. జెండా, అజెండాలను గెలిపించుకుని.. ఉత్తరాంధ్రకు పెరిగిన అభివృద్ధి సంతకం చేద్దామన్నారు.



2

'నా చేతిలో రెడ్ బుక్ నిండిపోతుంది. నేనంత మంచోడ్ని కాదు. అధికారంలోకి వచ్చాక.. పాపుల భరతం పడతా'

పూర్తి కథనాలు లోపలి పేజీల్లో






ఒకటైంది.. నాల్గొంది
వరుసపెట్టి జాబితాలు...
వీరినేత మార్పులు
మార్చగలవ జాతకాలు!!

మార్పుతో మారుతుంది
అభ్యర్థుల తలరాత..
గెలుపులేని వీరాంకి
వైకాపా ఎదురీత!!

కడవరకూ సాగుతుంది
ఎంపికలో వడపోత
గెలుపుపైనే నమ్మకముంటే
నలుపిచ్చిరి.. నియమంటే!!

వేలంలో తాగిన రేటు
పాడుగల ఘనమంటే..!
ఎంపికైన వాళ్ళపుడు..
ఎంగిలాకు సమానులే!!

-మునికేశ

# ఎన్నికల బాండ్లు.. సహ చట్ట ఉల్లంఘనే

- పారదర్శకతా లోపం.. రాజ్యాంగ విరుద్ధం
- సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు
- వివరాలు వెల్లడించాలంటూ ఎస్బీఐకి ఆదేశం



ఢిల్లీ: రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చే పథకంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలనాత్మక తీర్పు వెలువరించింది. 'ఎన్నికల బాండ్లు' రాజ్యాంగ విరుద్ధమని, అది సమాచార హక్కును హరిస్తుందంటూ -సార్వత్రిక ఎన్నికలకు ముందు తీర్పు వెలువరించి రాజకీయపార్టీలకు గొంతులో వెలక్కాయ పడ్డట్టు చేసింది. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని కూడా సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో ఉటంకించింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునివ్వడం గమనార్హం. ఏకమంటి వివరాలు తెలియని

- మిగతా 11లో...

## వైసీపీ నీడలో ఎర్ర మాఫియా
# గవర్నర్‌కు తెలుగుదేశం ఫిర్యాదు
### బాధ్యులపై చర్యకు డిమాండ్

[illegible]



[illegible]

# ఎన్నికల బాండ్లు.. సహా చట్ట ఉల్లంఘనే

[illegible]

**ఎన్నికల బాండ్లు అంటే..?**

[illegible]

**మొత్తం.. రూ.16,500 కోట్ల బాండ్లు**

[illegible]

**ఓటు శక్తిని చాటి చెప్పేలా..**

[illegible]

## అక్రమాలు ఎండగడితే
# మీడియాపై దాడులా?
### విలేకరిపై దాడిని ఖండించిన చంద్రబాబు

[illegible]

# బంజారాల ఆత్మస్థైర్యం సేవాలాల్

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు
- సేవాలాల్ ఆశయాలు నీరుగారుస్తున్న జగన్ సర్కారు: ఎం.ఏ షరీఫ్
- బంజారాలు ఏకతాటిపైకి వచ్చి గద్దెదించాలి: ఎం ధారునాయక్

[illegible]



[illegible]



[illegible]

# తెలుగుదేశం ప్రభుత్వంలోనే పేదలకు పక్కా ఇళ్లు: ప్రత్తిపాటి

## – చిలకలూరిపేట వీరముష్టి కాలనీలో పర్యటించిన ప్రత్తిపాటి

[illegible]



[illegible]

# గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్



[illegible]

# జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం : శ్రీధర్‌రెడ్డి

- టీడీపీ - జనసేన కూటమి విజయాన్ని ప్రజలు కోరుకుంటున్నారు
- కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన పలువురు

[illegible]



# ఇర్రిపాకలో వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట

- పాల్గొన్న జ్యోతుల నెహ్రూ కుటుంబం
- శ్రీ పీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద స్వామి చేతుల మీదుగా లింగాల ప్రతిష్ట
- హాజరైన ముద్రగడ పద్మనాభం, కాకినాడ జిల్లా ప్రముఖులు



[illegible]

# యర్రగొండపాలెంలో టీడీపీలోకి వరుస చేరికలు

- త్రిపురాంతకం మండలంలో 230 కుటుంబాలు టీడీపీలో చేరిక
- యర్రగొండపాలెంలో టీడీపీని గెలిపించి చంద్రబాబుకి కానుకగా ఇస్తా
- గూడూరి ఎరిక్షన్ బాబు

[illegible]



# మహిళలు పుస్తెలు తాకట్టు పెట్టి... కడుతున్న బ్యాంకు వాయిదాలు

- రాత్రికి రాత్రి రిజిస్ట్రేషన్లు... ఇది ఎన్నికల స్టంటే
- వైఎస్సార్‌సీపీ హౌసింగ్ స్కీమ్ పెద్ద స్కామ్ : ఆదిరెడ్డి శ్రీనివాస్

[illegible]



[illegible]

# బీసీలను అన్ని విధాల మోసం చేసిన జగన్‌రెడ్డి : రెడ్డి సుబ్రహ్మణ్యం

## - జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు



**రామచంద్రపురం (చైతన్యరథం):** బీసీలను అన్ని విధాలుగా మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. బీసీలను వెన్నుపోటు పొడిచిన జగన్ - నిధులివ్వని కార్పొరేషన్లతో ఏం ప్రయోజనమని బీసీలంతా ఐక్యంగా వైసీపీని గద్దెదింపాలని జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు పిలుపునిచ్చారు.

కె.గంగవరం మండల క్లస్టర్ ఇన్ ఛార్జ్ ల ఆధ్వర్యంలో కె.గంగవరం మండలంలోని పామర్రు గ్రామంలో జయహో బీసీ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. మండలంలోని గ్రామాల నుంచి బిసి సోదరులు తరలివచ్చి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు గారు అనేకమంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చి గౌరవించడంతోపాటు, ప్రతి ఏడాది బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించారని తెలిపారు. తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ అన్నట్లుగా 14 సంవత్సరాల చంద్రబాబు పరిపాలన సాగిందన్నారు. గడిచిన ఎన్నికల్లో బీసీలకు అనేక హామీలు ఇచ్చి వారి ఓటు బ్యాంకును వాడుకున్న జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక అన్ని విధాలుగా మోసం చేశారని విమర్శించారు. బీసీలలో కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కనీసం నిధులు ఇవ్వకుండా బీసీలను అవమానించారని అన్నారు. బీసీల మెప్పు పొందేందుకు కొన్ని మంత్రిత్వ శాఖలను వారికి కేటాయించినా, పెత్తనం మాత్రం జగన్ చేతుల్లోనే ఉంచుకున్నారని తెలిపారు. సభలు, సమావేశాల్లో తన సామాజిక వర్గాల మంత్రులను పక్కన కూర్చోబెట్టుకొని.. బీసీ నేతలను నిలుచోబెట్టి అవమానించిన విషయాన్ని ఎప్పటికీ మరిచిపోలేమన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బీసీల కోసం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను ఎందుకు నిలిపివేశారో జగన్మోహన్ రెడ్డి బీసీ సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో పథకాలు లేవు, ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వలేదు, చేతివృత్తుల వారికి పరికరాలు అందించలేదు... తూతూమంత్రంగా ఒక కుటుంబానికి ఒక పథకం అమలు చేసి, మిగిలిన పథకాలలో ఒక్కటి కూడా వర్తించకుండా అన్యాయం చేశారని రెడ్డి సుబ్రహ్మణ్యం ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను నిలువరించడానికి బీసీలంతా ఒకే తాటిపైకి నిలబడాల్సిన సమయం వచ్చిందని సుబ్రహ్మణ్యం గుర్తు చేశారు. బీసీలంతా ఐక్యంగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మళ్లీ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని, బీసీలు మళ్లీ తమ ఎదుగుదలను కొనసాగించుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో రామచంద్రపురం నియోజకవర్గం లో బీసీలంతా మద్దతు పలకాలని కోరుతూ... తెలుగుదేశం, జనసేన ఆధ్వర్యంలో ఏర్పడబోయే ప్రభుత్వంలో బీసీలకు అన్ని విధాలుగా, అన్ని రకాలుగా న్యాయం చేసేందుకు నిరంతరం శ్రమిస్తానని సుబ్రహ్మణ్యం హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని నమ్మి ఓటేసి పెద్ద తప్పు చేశారని, ఈసారి అలాంటి తప్పు చేయవద్దని సూచించారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఇకనైనా కళ్ళు తెరవకపోతే, మరో ఐదేళ్ళు జగన్ కింద బానిసల్లాగా ఉండాల్సిన ప్రమాదం ఉందని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వంలో బీసీలకు గుర్తింపు గౌరవం ఎంత మాత్రం లేదన్న విషయాన్ని అందరూ గ్రహించి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ సదస్సులో కె.గంగవరం మండలం మరియు నియోజకవర్గ , మండల పార్టీ బీసీ నాయకులు , క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇన్ ఛార్జ్ లు, మండలాల నాయకులు పాల్గొన్నారు.

# రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి గుండెల్లో రైళ్లు

## - మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



**వినుకొండ (చైతన్యరథం):** వాస్తవ సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లుగా ప్రజల ముందుకు తీసుకువచ్చిన రాజధాని ఫైల్స్ సినిమాలు చూసి సైకో సీఎం జగన్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెత్తి అధికారం అడ్డం పెట్టుకొని సినిమాను నిలిపివేయించడం తన నీతి చరిత్రకు నిదర్శనమని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఒక సినిమాను చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి భయపడటం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి అని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాజధాని విషయంలో, రాజధాని రైతులను జగన్ రెడ్డి అరాచక పాలన చేసిన దుర్మార్గాలను, దౌర్జన్యాలను, దాడులను వాస్తవాల సన్నివేశాలను దగ్గరగా చూపారనే అక్కసుతో సినిమాను అడ్డుకుంటున్నారని అన్నారు. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవ రూపంగా, రాజమంత్రి రైతుల త్యాగాలను బూడిదలో పోసిన పన్నీరుగా చేసిన ఈ సైకో చేష్టలు, ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధానిని విచ్ఛిన్నం చేయటం, ప్రాంతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటం, అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు తెలిపిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మోసం చేయటం, లాంటి వాస్తవ సన్నివేశాలను రాజధాని ఫైల్స్ సినిమాలో చిత్రీకరించడం వలన ప్రజలకు వాస్తవాలు తెలుస్తుందని జగన్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. రాజధాని నిర్మించడం చేతకాక ఓటమి భయం పట్టుకున్న జగన్ రెడ్డి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నిన్నటిదాకా మూడు రాజధాని బీరాలు పలికిన జగన్ రెడ్డి నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనటం సిగ్గుచేటు అన్నారు. మూడు రాజధా నులు అంటూ ఏపీని నిలువు దోపిడీ చేసిన జగన్ రెడ్డి దోచుకోవటం దాచుకోవటం పనిగా పెట్టుకుని రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా నిలబెట్టిన నీచ ఘనత జగన్ రెడ్డికి దక్కుతుందన్నారు.

# ఐదేళ్లలో వైసీపీ సాధించింది శూన్యం



- పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు వైసీపీ నేతలు

**గూడూరు (చైతన్యరథం):** టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి తప్ప... వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాధించింది శూన్యమని నియోజకవర్గ టీడీపీ నేత మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, అరాచక పాలనను సాగనంపేందుకు సిద్ధమైయారని అన్నారు. ఈ మేరకు గురువారం వైసీపీకి చెందిన పలువురు పాశం సునీల్ కుమార్ అధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి సునీల్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ పని ఇక అయిపోయిందని, ప్రజలు వైసీపీని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య,కోట మండల నాయకులు పాదర్తి కోటేశ్వర రెడ్డి, ఎస్.కే లీల్ అహ్మద్,తీగల సురేష్ బాబు,కందల బాలకృష్ణ యాదవ్, సంసుద్దీన్,నౌషాద్,తిరుమూరు మురళి,అనూక్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు ఇసుక తవ్వకాలతో వేల కోట్లు బొక్కేసిన వైసీపీ నేతలు

## - మండిపడ్డ టీడీపీ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రంలో అడ్డగోలు ఇసుక తవ్వకాలతో వైసీపీ నేతలు వేల కోట్లు బొక్కేశారని మాజీ మంత్రి దేవినేని ఉమ ఆరోపించారు. మొదటి రెండేళ్లు అస్మదీయ కంపెనీకి అప్పగించడం జరిగిందన్నారు. మూడేళ్లుగా తమ్ముడు కనుసన్నల్లో అక్రమ దందా నడుస్తోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నదీగర్భాలను అణువణువునా భారీ మెషీన్లతో తోడేశారని దేవినేని ఉమ పేర్కొన్నారు. ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై దాడులకు తెగబడ్డారన్నారు.

టీడీపీ హయాంలో ఇచ్చిన ఉచిత ఇసుకను రద్దు చేశారన్నారు. పేదలకు ఇసుక అందుబాటులో లేకుండా చేసిన జగన్ అక్రమ మైనింగ్‌తో తాడేపల్లి ఖజానా నింపుకున్నారని దేవినేని ఉమ పేర్కొన్నారు.

# యువత భవిష్యత్తే నా లక్ష్యం : బొల్లినేని



- నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని సాధిస్తా
- చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**ఉదయగిరి (చైతన్యరథం):** యువత భవిష్యత్తు లక్ష్యంగా పనిచేస్తానని మాజీ శాసనసభ్యులు ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. కలిగిరి పట్టణంలో ప్రజాధీన యాత్ర ప్రారంభించారు. కొలత కలిగిరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పాతుర వాసుల ఆప్యాయతలు నడుమ యాత్ర సాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన కార్యకర్తలు చూపుతున్న అభిమానం మరువలేనన్నారు. టీడీపీ హయాంలో కలిగిరిలో సీసీ రోడ్లు వేసి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే యువత భవిష్యత్తే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని సాధిస్తానన్నారు. గతంలోనే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రానికి ప్రతిపాదన లకు పంపాను అన్నారు. నియోజకవర్గాన్ని టీడీపీ హయంలో 3600 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానన్నారు వైకాపాలంలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను వివరించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ చెంచల్ బాబు యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి బొల్లినేని రామారావు, క్లస్టర్ ఇన్చార్జిలు చంద్రమౌళి, మాధవ, మండల పార్టీ యువత అధ్యక్షుడు నిసంకర సురేష్, యూనిట్ ఇన్చార్జి ఊస మాల్యాద్రి, పార్లమెంటు కార్యదర్శి పివి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ వెంకట్రావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బందారు లక్ష్మీనారాయణ, ఒబయ్య, అంకిరెడ్డి బందారు మల్లికార్జున, కొండలరావు, స్వర్ణ కొండయ్య మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'నాటు నాటు'కి 104 సంవత్సరాలు..

ఎన్టీఆర్, రామ్ చరణ్ లు కొమరం భీం అండ్ అల్లూరి సీతారామరాజు పాత్రల్లో నటించిన ఇండియన్ బిగ్గెస్ట్ ఫిక్షన్ మూవీ రౌద్రం రణం రుధిరం అలియాస్ ఆర్ఆర్ఆర్. సినిమాని తపస్సులా భావించి ప్రేక్షకులకి సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చెయ్యాలని చూసే దర్శక ధీరుడు రాజమౌళి ఈ సినిమాకి దర్శకత్వం వహించాడు. భారతదేశం యొక్క పోరాటయోధుల జీవితాల కథల గురించి ఈ తరానికి తెలియాలని జక్కన్న ఆర్ఆర్ఆర్ కి ప్రాణం పోసాడు. తాజాగా ఆర్ఆర్ఆర్ టీం ఒక ఆసక్తికరమైన విషయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది.

ఆర్ఆర్ఆర్ లోని నాటు నాటు సాంగ్ ఎంతగా ప్రజాదరణ పొందిందో అందరికి తెలిసిన విషయమే. స్క్రీన్ మీద ఎన్టీఆర్ చరణ్ లు నాటు నాటు గా డాన్స్ వేస్తుంటే వాళ్ళతో పాటు ఎగరని ప్రేక్షకుడు లేడు. ఈ పాటకి చెర్రీ తారక్ లు డాన్స్ చేసి సరిగ్గా 104 ఏళ్ళు అవుతుంది. అవును నాటు నాటు పాట ద్వారా బ్రిటిష్ వాళ్ళకి తెలుగువాడి డాన్స్‌కి ఉన్న పవర్‌ని రుచి చూపించి 104 ఏళ్ళ క్రితం పుట్టింది.మీరు వినేది అక్షరాల నిజం.మీ కోసం విషయం పూర్తిగా చెప్తాను.ఆర్ఆర్ఆర్ లో చరణ్ అండ్ ఎన్టీఆర్ లు ఫిబ్రవరి 14 1920 న నాటు నాటు పాటకి డాన్స్ వేశారు. ఈ విషయాన్ని స్వయంగా ఆర్ఆర్ఆర్ టీం సోషల్ మీడియా ద్వారా వెల్లడి చేసింది.ఇప్పుడు ఈ మ్యాటర్ తెలుగు రాష్ట్రాల్లో హల్ చల్ చేస్తుంది.

ఇక నాటు నాటు సాంగ్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఆస్కార్ ని గెలుచుకొని తెలుగువాడి కీర్తిని విశ్వవ్యాప్తం చేసింది కాబట్టి మేకర్స్ ఇప్పుడు నాటు నాటు సాంగ్‌ని తలుచుకోవడం సబబే అవుతుంది. ఆ పాటకి కీరవాణి ట్యూన్‌ని అందించగా చంద్రబోస్ అత్యద్భుతమైన బాణీని అందించాడు. అలాగే నాటునాటు పాటకి ప్రపంచ వ్యాప్తంగా కూడా ఎంతో మంది రీల్స్ చెయ్యడం జరిగింది.

## బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో "పుష్ప"కి ఛాన్స్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ "పుష్ప" సినిమాతో గ్లోబల్ స్టార్‌గా మారిపోయిన విషయం తెలిసిందే. ముఖ్యంగా "పుష్ప" హిట్ వల్ల అల్లు అర్జున్‌కు విదేశాల్లోనూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది. అయితే మరోసారి అల్లు అర్జున్ అంతర్జాతీయ స్థాయిలో అందరి దృష్టిని తన వైపుకు తిప్పుకోవడానికి రెడీ అయ్యారు. ప్రస్తుతం "పుష్ప 2" సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న ఆయన, షూటింగ్‌ను పక్కన పెట్టి బెర్లిన్ బయలుదేరాడు. బెర్లిన్ ఫిలిం ఫెస్టివల్‌లో "పుష్ప" స్క్రీనింగ్ ఉండడగా, దానికి అల్లు అర్జున్ ప్రాతినిధ్యం వహించబోతున్నారు.

బెర్లిన్ ఫిలిం ఫెస్టివల్‌లో స్క్రీనింగ్ అయ్యే అద్భుతమైన అవకాశం దక్కింది "పుష్ప"కు. ఈరోజు నుండి జరగబోతున్న ప్రతిష్టాత్మకమైన 74వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ లో పాల్గొనడానికి అల్లు అర్జున్ ఉదయం బయలుదేరారు. గురువారం ఆయన హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కనిపించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2021లో రిలీజ్ అయిన బ్లాక్ బస్టర్ హిట్ "పుష్ప : ది రైజ్" బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రత్యేక ప్రదర్శనకు సెలెక్ట్ కాగా, ఈ భారతీయ సినిమాకు అందులో హీరోగా నటించిన అల్లు అర్జున్ ప్రాతినిధ్యం వహించబోతున్నారు. ఈ ట్రిప్ లో అల్లు అర్జున్ ఇంటర్నేషనల్ డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్, బయ్యర్లతో ముచ్చటించనున్నారు. అలాగే స్క్రీనింగ్ అనంతరం అంతర్జాతీయ ప్రెస్ మీట్‌లో అల్లు అర్జున్ పాల్గొని ఉన్నాడు. అయితే గతంలో "పుష్ప" మూవీని అల్లు అర్జున్ అండ్ టీం రష్యాలో ప్రమోట్ చేసినప్పటికీ, ఈ మూవీ అక్కడ అంతగా ఆడలేదు. రష్యాతో పాటు ఆస్ట్రేలియా, యుఎస్ఏ, గల్ఫ్, యూకే వంటి దేశాల్లో "పుష్ప" సినిమాకు మంచి ఆదరణ దక్కింది. ఇక ఇప్పుడు బెర్లిన్ ఫిలిం ఫెస్టివల్‌లో "పుష్ప" ప్రదర్శన కారణంగా ఈ సినిమాకు ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రజాదరణ పెరుగుతుందని భావిస్తున్నారు.

## కొన్ని గంటల్లోనే మిలియన్ వ్యూస్




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ నటిస్తోన్న 'టిల్లు స్క్వేర్' సినిమా నుంచి నిన్న (ఫిబ్రవరి 14) ప్రేమికుల రోజు సందర్భంగా మేకర్స్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అయితే ఈ ట్రైలర్ 24 గంటలు గడవకముందే యూట్యూబ్‌లో ఏకంగా 4 మిలియన్లకు పైగా వ్యూస్ సొంత చేసుకోవడం విశేషం. ఈ విషయాన్ని తెలుపుతూ మేకర్స్ సోషల్ మీడియాలో మరో కొత్త పోస్టర్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## కుర్రాళ్లకు దడ పుట్టిస్తున్న నేహాశెట్టి



నేహాశెట్టి ఓ వైపు వరుస సినిమాలతో.. మరోవైపు వరుస ఫొటో షూట్లతో కుర్రాళ్లకు దడ పుట్టిస్తుంది. గ్యాప్ లేకుండా ఈ అమ్మడు ఆరబోసే అందాలు ఇంటర్నెట్ను షేక్ చేస్తున్నాయి. తాజాగా నేహా శెట్టి మైండ్ బ్లోయింగ్ ఫొటోలకు ఫోజులిచ్చింది. కంప్లీట్ రెడ్ కలర్ లెహంగా ధరించి.. యువతను ఊరిస్తుంది. ఒరచూపుతో నెటిజన్లకు కట్టిపడేస్తున్న నేహా కిల్లింగ్ పిక్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. లెహంగాలో తనువంతా చూపిస్తూ మాయ చేస్తున్న నేహా పిక్స్ వీక్షించిన జనాలు.. 'నయాగరా జలపాతం ఎక్కడో లేదు నేహా శెట్టి నడుములో ఉంది చూడండి' అంటూ కొంటె కామెంట్స్ చేస్తున్నారు.

## సర్ఫరాజ్ నన్ను క్షమించు: జడేజా



టీమిండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా క్షమాపణలు చెప్పాడు. తన వల్లే సర్ఫరాజ్ ఖాన్ రనౌటయ్యాడని, ఈ విషయంలో తనదే తప్పని పేర్కొన్నాడు. పెద్ద మనసుతో తనను క్షమించాలని రెండు చేతులు జోడించి సర్ఫరాజ్ ఖాన్‌ను వేడుకున్నాడు.

ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ భావోద్వేగపూరితమైన పోస్ట్‌ను పంచుకున్నాడు. 'సర్ఫరాజ్ ఖాన్ రనౌట్ పట్ల చాలా బాధగా ఉంది. ఇది నా తప్పిదమే. నేను సింగిల్ కోసం పిలుపునిచ్చాను. నన్ను క్షమించు సర్ఫరాజ్ భాయ్.. అద్భుతంగా ఆడావ్.'అని ఇన్‌స్టా స్టోరీలో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ ఖాన్(66 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 62) తొలి మ్యాచ్‌లోనే సత్తా చాటాడు. దూకుడుగా బ్యాటింగ్ చేస్తూ టెస్ట్‌ల్లో భారత్ తరఫున వేగవంతమైన హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసిన సర్ఫరాజ్ ఖాన్ సునాయసంగా సెంచరీ చేసేలా కనిపించాడు.

కానీ రవీంద్ర జడేజా తప్పిదం కారణంగా అతను రనౌటయ్యాడు. 99 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అండర్సన్ వేసిన 82 ఓవర్ ఐదో బంతిని జడేజా మిడాన్ దిశగా ఆడి క్విక్ సింగిల్‌కు పిలుపునిచ్చాడు.

మ్యాచ్ ముగిసిన అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో సర్ఫరాజ్ ఖాన్ క్షమాపణలు చెప్పవచ్చు. కానీ అభిమానులందరికీ తెలిసేలా సోషల్ మీడియా వేదికగా జడేజా.. సర్ఫరాజ్ ఖాన్‌కు సారీ చెప్పాడు. మరోవైపు సర్ఫరాజ్ ఖాన్ మాత్రం తన ఇన్నింగ్స్ క్రెడిట్ జడేజాకు ఇచ్చాడు. అతని సహకారంతోనే హాఫ్ సెంచరీ సాధించానని తెలిపాడు. ఈ షాకింగ్ ఘటనతో డగౌట్‌లోని టీమిండియా ఆటగాళ్లు, సిబ్బందితోపాటు స్టేడియంలోని అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

## భావోద్వేగానికి గురైన సర్ఫరాజ్ తండ్రి



26 ఏళ్ల బ్యాటర్‌కు ఇది కెరియర్‌లో మరుపురాని క్షణం. మ్యాచ్‌లో టాస్‌కు ముందు లెజెండరీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే చేతుల మీదుగా సర్ఫరాజ్ ఖాన్ టీమిండియా ఆటగాళ్లు ధరించే క్యాప్‌ను అందుకున్నాడు. ఈ ఆనంద క్షణాలను మైదానంలోనే ఉండి ప్రత్యక్షంగా వీక్షించిన సర్ఫరాజ్ తండ్రి భావోద్వేగాన్ని నియంత్రించుకోలేకపోయాడు. కల నిజమవ్వడంతో కన్నీళ్లు పెట్టుకున్నాడు. సర్ఫరాజ్ ఖాన్ వెళ్లి తన తండ్రికి క్యాప్ అందించగా దానిని ముద్దాడాడు. కొడుకు సర్ఫరాజ్ ఖాన్‌ను హత్తుకొని మరోసారి కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ దృశ్యాలను అక్కడున్న క్రికెటర్లు సహా అందరూ వీక్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

సర్ఫరాజ్ ఖాన్ గత రెండేళ్లుగా దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. చక్కటి ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుతం స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ వంటి స్టార్ బ్యాటర్లు అందుబాటులో లేకపోవడంతో మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్‌గా అవకాశం లభించింది.

## రోహిత్ శర్మ అరుదైన ఘనత!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. 33 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న టీమిండియాను రవీంద్ర జడేజాతో కలిసి ఆదుకున్నాడు. తన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కష్టాల్లో ఉన్న జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. ఈ క్రమంలో హిట్‌మ్యాన్ సెంచరీతో చెలరేగాడు. 11 ఫోర్లు, 2 సిక్సులతో 157 బంతుల్లో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. టెస్టుల్లో రోహిత్‌కు ఇది 11వ సెంచరీ. ఈ క్రమంలో రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్‌లో సెంచరీకి చేరువైన రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. మూడు ఫార్మాట్లలో కలిపి సౌరవ్ గంగూలీ 1877 ప్లస్ రన్స్ నమోదు చేశాడు. ఈ క్రమంలో సౌరవ్ గంగూలీని అధిగమించాడు. దాదా మూడు ఫార్మాట్లలో కలిపి 1875 పరుగులు చేశాడు.

ఈ జాబితాలో 34357 పరుగులతో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ(26733), రాహుల్ ద్రవిడ్(24208) రోహిత్ కన్నా ముందున్నారు. రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగింది. సెకండ్ సెషన్ ముగిసే సరికి 52 ఓవర్లలో 3 వికెట్లకు 185 పరుగులు చేసింది.

కెప్టెన్ రోహిత్ శర్మ(97 బ్యాటింగ్)తో పాటు రవీంద్ర జడేజా(68 బ్యాటింగ్)క్రీజులో ఉన్నారు. యశస్వి జైస్వాల్(10), శుభ్‌మన్ గిల్(0), రజత్ పటీదార్(5) దారుణంగా విఫలమయ్యారు. 33 పరుగులకే 3వికెట్లు కోల్పోగా.. జడేజాతో కలిసి రోహిత్ జట్టును ఆదుకున్నాడు. నాలుగో వికెట్‌కు అజేయంగా 152 పరుగులు జోడించారు.

# అన్నదాతల కర్ణభేరిని దెబ్బతీసే కుయుక్తి

**- అమెరికా నుంచి ఐదు ఎల్ఆర్ఏడీల కొనుగోలు - ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్తంగా రైతుల ఆందోళన**

**న్యూఢిల్లీ :** రైతులు పండించిన పంటలకు మద్దతు ధరపై చట్టం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు తదితర డిమాండ్ల సాధన కోసం దేశ రాజధాని వైపు దూసుకొచ్చిన వేల మంది అన్నదాతలను అడ్డుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం పోలీసులకు సరికొత్త ఆయుధాలను అందజేసింది. రైతుల ఆందోళనను భగ్నం చేయడానికి వారి కర్ణభేరిని పగులగొట్టడమే పరిష్కారం అని ప్రభుత్వ పెద్దలు సూచించినట్టు సమాచారం. ఆ క్రమంలోనే పోలీసులు ఈసారి దీర్ఘశ్రేణి అకౌస్టిక్ పరికరాలు (ఎల్ఆర్ఏడీ) లేదా అల్లరి మూకలను నియంత్రించే శబ్ద ఫిరంగులను సరిహద్దుల్లో మోహరించారు. ఈ పరికరాలు ఒకే దిశగా భారీ స్థాయిలో ధ్వనిని విడుదల చేస్తాయి.

ఆ ధ్వని ధాటికి నిరసనకారులు తమ వినికిడి శక్తిని కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఈ ఎల్ఆర్ఏడీలను అమెరికా సైన్యం 2000 సంవత్సరంలో తయారుచేసుకుంది. ఢిల్లీ పోలీసులు 2013లో ఒక్కో దానికి రూ.30 లక్షలు వెచ్చించి ఐదు ఎల్ఆర్ఏడీలను అమెరికా నుంచి కొనుగోలు చేశారు. రైతులు సైతం పోలీసుల దాడులను భగ్నం చేసేందుకు సృజనాత్మకంగా ఆలోచిస్తున్నారు. పోలీసులు డ్రోన్ల సాయంతో రైతులపైకి పొగబాంబులను జార విడుస్తుండగా.. డ్రోన్లను నేలకూల్చేందుకు రైతులు



పతంగులను ఎగురవేయడం గమనార్హం.

## పెన్సిల్ కొనపై బాలరాముడు



మహారాష్ట్ర : మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాకు చెందిన యువ పెన్సిల్ కళాకారుడు జీవన్ జాదవ్ అయోధ్యలోని బాలరాముడి విగ్రహాన్ని పెన్సిలు కొనపై అద్భుతంగా చెక్కాడు. మైక్రోస్కోపు సాయంతో 1.5 సెంటీమీటర్ల పరిమాణంలో దీన్ని రూపొందించాడు. పెన్సిల్ కొనలపై ఇప్పటికే ఎన్నో అద్భుత కళాఖండాలను చెక్కిన జీవన్ గిన్నిస్ రికార్డులో చోటుతోపాటు అనేక అవార్డులను సొంతం చేసుకున్నాడు. ఓ ప్రైవేటు కంపెనీలోని డిజిటల్ మార్కెటింగ్ విభాగంలో ప్రాజెక్ట్ మేనేజరుగా పనిచేస్తున్న జీవన్‌కు చిన్ననాటి నుంచే ఈ కళలపై ఆసక్తి ఉండేది.

స్కూలులో చాక్‌పీసులపై చిన్న చిన్న కళాఖండాలను చెక్కేవాడు. ఇంజినీరింగుకు వచ్చాక పెన్సిల్ ఆర్ట్ మొదలుపెట్టాడు. ఒకే పెన్సిలుతో 98 లింకులు కలిగిన గొలుసు తయారుచేయగా.. 2019లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. ఇప్పటివరకు ధోనీ, ప్రధాని మోదీ, ఛత్రపతి శివాజీ, మహాత్మాగాంధీ, అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్, మైకేల్ జాక్సన్ సహా భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే పలు దేవతామూర్తుల బొమ్మలు వందకు పైగా పెన్సిలు కొనలపై ఈయన రూపొందించాడు. పెన్సిలుపై ఆంగ్ల అక్షరమాల చెక్కాడు.

## కమలహాసన్ పార్టీకి 'టార్చిలైట్' చిహ్నం



**చెన్నై:** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 'మక్కల్ నీది మయ్యం' (ఎంఎన్ఎం) పార్టీకి టార్చిలైట్ చిహ్నాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించింది. నటుడు కమలహాసన్ నేతృత్వంలో ఎంఎన్ఎం 2019 పార్లమెంటు ఎన్నికలు, 2021 శాసనసభ ఎన్నికల్లో టార్చిలైట్ చిహ్నంపై పోటీ చేసింది. ఈ నేపథ్యంలో, పార్లమెంటు ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎంఎన్ఎం పార్టీకి ఎన్నికల సంఘం, టార్చిలైట్ చిహ్నం కేటాయించాలంటూ కమల్ పార్టీ ఈసీకి విజ్ఞప్తి చేసింది. ఆ వినతిని ఈసీ పరిగణనలోకి తీసుకుంది.

## మహువ మొయిత్రకు ఈడీ సమన్లు



**ఢిల్లీ :** బహిష్కృత లోక్‌సభ ఎంపీ, తృణమూల్ కాంగ్రెస్ నేత మహువ మొయిత్రకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఫారెన్ ఎక్స్ఛేంజ్ నిబంధనల ఉల్లంఘన కేసులో ప్రశ్నించేందుకు ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ కేసులో సోమవారం ఢిల్లీలోని ఏజెన్సీ కార్యాలయం ఎదుట హాజరు కావాలని మహువ మొయిత్రకు జారీ చేసిన సమన్లలో ఈడీ కోరింది. కాగా ప్రశ్నలకు నగదు స్వీకరించారనే ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ నివేదిక ఆధారంగా తృణమూల్ ఎంపీ మహువ మొయిత్ర గత ఏడాది డిసెంబర్‌లో లోక్‌సభ నుంచి బహిష్కరణ వేటును ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తనను లోక్‌సభ నుంచి బహిష్కరించడాన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించగా ప్రస్తుతం ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉంది.

## బోయింగ్ డిఫెన్స్ ఇండియా ఎండీగా నిఖిల్ జోషి



**న్యూఢిల్లీ:** భారత్‌లో తమ ఆపరేషన్స్‌ను మరింత బలోపేతం చేయనున్నట్లు బోయింగ్ సంస్థ తెలిపింది. ఈ సంస్థకు అంటే 'బోయింగ్ ఇండియా డిఫెన్స్' (బీడీఐ) మేనేజింగ్ డైరెక్టర్‌గా నిఖిల్ జోషిని నియమించినట్లు బోయింగ్ సంస్థ ప్రకటించింది. బోయింగ్ కంపెనీకి చెందిన పలు రకాల విమానాలు, హెలికాప్టర్లను ఇండియా వినియోగిస్తున్న విషయం తెలిసిందే. భారత్ వద్ద 11 సీ-17 విమానాలు, 22 ఏహెచ్-64 అపాచీలు, 15 సీహెచ్-47 చినూక్‌లు, 12 పీ-8ఐలు, 3 వీవీఐపీ విమానాలు(737 ఫ్రేమ్), రెండు 777 విమానాలు ఉన్నాయి. బోయింగ్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ సలిల్ గుప్తాకు నిఖిల్ జోషి రిపోర్టు చేయనున్నారు. బోయింగ్‌కు చెందిన డిఫెన్స్, స్పేస్, సెక్యూరిటీ, బోయింగ్ గ్లోబల్ సర్వీసెస్‌తో ఆయన పనిచేయనున్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ ఇండస్ట్రీలో ఆయనకు 25 ఏళ్ల అనుభవం ఉంది. రెండు దశాబ్దాల పాటు ఆయన భారత సైనిక దళాల్లో కూడా చేశారు. ఇండియన్ నేవీకి చెందిన ఏవియేషన్ బ్రాంచ్‌లో పనిచేశారు. బోయింగ్‌కు కన్నా ముందు ఈటాన్ ఏరోస్పేస్ కంపెనీలోనూ అతను చేశారు.

## బుందేల్‌ఖాండ్ గౌరవ్ మహోత్సవ్ వేడుకల్లో అపశృతి..

**- నలుగురు చిన్నారులు మృతి**

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని చిత్రకోట్‌లో బుందేల్‌ఖాండ్ గౌరవ్ మహోత్సవ్ వేడుకలను బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా నిర్వాహకులు పటాకులు పేల్చారు. దీంతో నలుగురు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పలు ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. విచారణ కొనసాగుతోందని అడిషనల్ డీజీపీ భాస్కర్ చెప్పారు. కేసు దర్యాప్తు పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామన్నారు. నలుగురు చిన్నారుల పోస్టుమార్టం పూర్తి కాలేదు. ఈ ఘటనలో మరింత మందిని విచారించి, ఆధారాలు సేకరించే ప్రయత్నంలో ఉన్నామని తెలిపారు.



ఈ ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసి విచారణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అడిషనల్ డీజీ ర్యాంకు ఆఫీసర్‌తో విచారణ చేయించాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ. 50 వేల చొప్పున ప్రకటించారు.

## 11 మంది భారతీయులను రక్షించిన నేపాల్ పోలీసులు

**న్యూఢిల్లీ / కాఠ్మండు:** అమెరికాకు అక్రమంగా తరలించే ముఠా 11 మంది భారతీయులను నేపాల్‌లో బంధించింది. ఈ విషయం తెలుసుకున్న ఆ దేశ పోలీసులు ఒక ఇంటిపై రైడ్ చేశారు. ఆ ముఠా బంధించిన భారతీయులను రక్షించారు. ఢిల్లీ, హర్యానాకు చెందిన సుమారు 11 మంది అక్రమ మార్గంలో అమెరికా వెళ్లేందుకు ప్రయత్నించారు. దీని కోసం ఒక ముఠాకు ఒక్కొక్కరు రూ.45 లక్షల చొప్పున చెల్లించారు. ఆ ముఠా సభ్యులు 11 మంది భారతీయులను నేపాల్‌కు తరలించారు. అక్కడి నుంచి అమెరికాకు పంపుతామని నమ్మించారు. గత నెల రోజులుగా ఒక ఇంట్లో వారిని బంధించారు.

కాగా, నేపాల్ పోలీసులకు ఈ విషయం తెలిసింది. దీంతో రాజధాని కాఠ్మండులోని రాటోపుల్ ప్రాంతంలో ఉన్న ఆ ఇంటిపై రైడ్ చేశారు. బందీలుగా ఉన్న 11 మంది భారతీయులను రక్షించారు. ఆ ముఠాకు చెందిన ఏడుగురిని అరెస్ట్ చేశారు. ఆ




ముఠా మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నదని నేపాల్ పోలీస్ అధికారి ఆరోపించారు. నేపాల్ మీదుగా అమెరికా తరలించేందుకు ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.45 లక్షల చొప్పున వసూలు చేసినట్లు తమకు తెలిసిందని చెప్పారు. ఈ సంఘటనపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## 'ఇండియా కూటమి'కి షాకిచ్చిన ఫరూక్ అబ్దుల్లా

**ఢిల్లీ :** జమ్మూ కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా ఇండియా కూటమికి బిగ్ షాక్ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్‌లోని మొత్తం 5 లోక్‌సభ స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయాలని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా నిర్ణయించారు. ఇండియా కూటమి ఏర్పాటు సమయం నుంచే ఫరూక్ అబ్దుల్లా కూటమిలో చాలా కీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. అన్ని సమావేశాల్లో పాల్గొన్నారు. ఇంతలోనే ఆయన ఈ నిర్ణయం ప్రకటించడం.. కూటమిలో కలకలం రేపుతోంది. ఇప్పటికే వెస్ట్ బెంగాల్, పంజాబ్, ఢిల్లీలో ఇండియా కూటమికి ఆప్, టీఎంసీ పార్టీలు షాక్ ఇచ్చాయి.



మరోవైపు ఉత్తరప్రదేశ్‌లో కూడా సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీల మధ్య చర్చలు వర్కౌట్ అయ్యేలా కనిపించడం లేదు. ఇంతలో ఫరూక్ అబ్దుల్లా చేసిన ప్రకటన.. ఇండియా కూటమి భవిష్యత్‌ను అగమ్యగోచరంగా చేసేలా కనిపిస్తోంది.

**ఢిల్లీలో కాంగ్రెస్‌కు ఒక్క సీటే..**

ఆమ్ ఆద్మీ పార్టీ పీఏసీ సమావేశం తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్‌కు ఒక సీటు ఇవ్వాలని ప్రతిపాదించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు 1 సీటు ఇస్తున్నామని, ఆమ్ ఆద్మీ పార్టీ 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తుందని ఆప్ ఎంపీ, ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ సందీప్ పాఠక్ ప్రకటించారు.